



18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
## ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 5 అక్టోబర్ 2024 | పేజీలు 8

# ఆందోళన అవసరం లేదు

- అర్హులైన వారికి తప్పనిసరిగా ప్రభుత్వ సహాయం అందుతుంది
- కలెక్టరేట్ లో సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం.
- మరో 14 వేల పెండింగ్ ఖాతాల్లో ఆర్థిక సాయం జమ
- బ్యాంకు ఖాతాల సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించింది.
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ : వరద ప్రభావిత ప్రాంతాల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే పరిహారానికి సంబంధించి బ్యాంకు ఖాతాల్లో సమస్యల వల్ల పెండింగ్‌లో ఉన్న 18 వేల కుటుంబాలకు గాను 4 వేల కుటుంబాలు ఇప్పటికే ఖాతాలను సరిచేసుకోవడం వల్ల పరిహారం 2



పోలీస్ సేవాదల్ సిబ్బందితో
# వృద్ధులకు అమ్మ దర్శనం

ఇంద్రకీలాద్రి/విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో 2



# ఎన్నిసార్లు అయినా..
తాగునీటిని అందించండి 2





విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో
# ఇల్లు దగ్ధం

సర్వం కోల్పోయిన జనసైనికుడు

బాధితులను ఆదుకోవాలని కోరుతున్న గ్రామస్తులు



వివరాలు 3లో...






(మొదటిపేజీ తరువాయి)

## ఆందోళన అవసరం లేదు

అందిందని.. మిగిలిన 14 వేల కుటుంబాలకు సంబంధించి ఖాతాలను సచివాలయ కార్యదర్శుల ద్వారా ప్రభుత్వమే పరిష్కరించిందని.. వీరికి రెండు రోజుల్లో పరిహారం అందుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖాతా మనుగడలో లేకపోవడం, మరణించిన వారి పేరిట ఉండడం, మైనర్ పేరిట ఉండడం తదితర కారణాలవల్ల 14 వేల కుటుంబాలకు పరిహారం అందజేయడంలో ఇబ్బంది ఎదురైనట్లు గుర్తించి వాటిని 179 సచివాలయాల కార్యదర్శులు ఆయా కుటుంబాలను సంప్రదించి సరిచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పరిహారం కోసం కలెక్టరేట్లో సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతోందని అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని, అర్హత ఉన్నవారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సృజన స్పష్టం చేశారు.

## ఎన్నిసార్లు అయినా తాగునీటిని అందించండి

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఎండ ఎక్కువగా ఉండటం వల్ల అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యాలలో ఎటువంటి లోపం లేకుండా వారి వద్దకే మరిన్ని సార్లు వెళ్లి తాగునీటి ప్యాకెట్లను అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి దసరా ఉత్సవాల విధుల్లో ఉన్న ఫీల్డ్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో కమిషనర్ ధ్యానచంద్ర అధికారులతో మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ఎవరికి కేటాయించిన పాయింట్ లో వారు కచ్చితంగా అక్కడ ఉంటూ ఏర్పాట్ల పర్యవేక్షణ చేయాలని. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు చేసిన ఏర్పాటులలో ఎక్కడా లోపం లేకుండా చూసుకోవాలని. తాగునీటి పాయింట్లు ఎప్పటికప్పుడు స్టాక్ ని పెంచుకుంటూ ప్రతిగంట స్టాక్ నివేదికను కమిషనర్ కి పంపిస్తూ ఉండాలని, తాత్కాలిక మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని. పారిశుధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు సక్రమంగా చేస్తూ వ్యర్థాలు ఎక్కడ పేర్కొన్న చూసుకోవాలని, డ్రోన్ల ద్వారా పరిశీలిస్తున్న వ్యర్థాల పాయింట్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రపరుస్తుండాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటూ ఏర్పాటులలో ఎటువంటి లోపం లేకుండా చూసుకుంటూ తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ నిరంతరం చేయాలని అన్నారు. ఒక పాయింట్ నుండి ఇంకో పాయింట్ వరకు వెళ్లే భక్తులకు సిబ్బంది క్యూ లైన్ లో ఉన్న వారికి తాగునీటి సౌకర్యంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా వారికి వాళ్లు బద్దకే వెళ్లి తాగునీటి సౌకర్యాన్ని కలిగించాలని అధికారులు ఎప్పటికప్పుడు వాటిని పర్యవేక్షిస్తూ ఎవరికి అవసరమో వారి వద్దకు ఆ తాగునీటి ప్యాకెట్లను పంపించేటట్టు ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ఉచిత ఇసుక పథకాన్ని అమలు చేయాలి



**చల్లపల్లి, అక్టోబరు 4, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పథకాన్ని అమలు చేయాలనీ, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ సీపీఎం పిలుపుమేరకు చల్లపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు మాట్లాడుతూ, భవన నిర్మాణ రంగంలో వివిధ వృత్తుల వారు జీవిస్తున్నారనీ, ఇసుక లేక పనులు దొరకక పనులు ఉండటం లేదనీ, ఇసుక కొరత ప్రభావం అనేక రంగాలపై పడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తిచేసుకుని మంచి ప్రభుత్వంగా ప్రచారం చేసుకుంటున్నారనీ, ఎన్నికల హామీలు అమలుచేయాలని కోరారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీటీ శ్రీలత, ఆర్ ఐ కృష్ణమోహన్లకు అందించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, బళ్లా వెంకటేశ్వరరావు, నంద్యాల ప్రభు, కలపాల దానయ్య, వెనిగళ్ల వసంతరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ముత్యాల రామకృష్ణ, నెరుసు నాగేశ్వరరావు, బొందలపాటి నరేంద్ర, వై.శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సేవాదల్ సిబ్బందితో వృద్ధులకు అమ్మ దర్శనం







(మొదటిపేజీ తరువాయి)

భాగంగా రెండవ రోజు శుక్రవారం పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సహృదయ భావంతో వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధ మహిళలను కనీసం సంవత్సరానికి ఒక్కసారి అయినా అమ్మవారి దర్శనం చేయించాలనే సదుద్దేశంతో ఆశ్రమం వద్దకు వాహనాలను తీసుకుని వెళ్లి వారిని ఎక్కించుకుని అమ్మవారి గుడిపైకి తీసుకువచ్చి వారిని పోలీస్ సేవాధల్ సిబ్బందితో అమ్మవారి దర్శనం చేయించారు. ఈ విషయంలో సదరు మహిళా వృద్ధులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తూ బంధువులు, కుటుంబ సభ్యులు ఉండి వృద్ధాశ్రమాలలో ఉంటున్న మాకు పెద్ద కొడుకులాగా ముందుండి దసరా సమయంలో మాకు అమ్మవారి దర్శనం కల్పించిన పోలీస్ కమిషనర్ కి, ఆలయ అధికారులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా పోలీస్ సేవలను కొనియాడినారు. అనంతరం టెంపుల్ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ ఇతర అధికారులతో కలిసి నడుచుకుంటూ పర్యవేక్షించారు.

## ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఇసుక విషయంలో అవినీతిని అరికట్టి, అందరికీ అందుబాటులోకి తేవాలని సిపిఎం పార్టీ కృష్ణా జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కోనేరు సెంటర్లో సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొని వై నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు ఇసుక కొరత వలన జీవనం అస్తవ్యస్తమైందని పనులు లేక అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఉచిత ఇసుక విధానం ప్రవేశపెట్టి బిల్డింగ్ కార్మికులకు ఎన్నికల వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిల్లింగ్ కార్మికుల జీవితాలకు గ్యారెంటీ అయిన సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరించి కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంద రోజులు అవుతున్న మీ వంద రోజుల్లో భవనిర్మాణ కార్మికుల పనిలేని పరిస్థితి ఏర్పడిందని, సంక్షేమ బోర్డు నుంచి వారికి ఆర్థిక సహాయం అందజేసి వారిని ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ,గత ప్రభుత్వం తెచ్చిన 12 14 మేమో ని రద్దుచేసి సంక్షేమ బోర్డుని వెంటనే కొనసాగించాలని, నిలుపుదల చేసిన క్లైమ్ లు, పెండింగ్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు, పార్టీ సీనియర్ నాయకులు కొడాలి శర్మ, పార్టీ నగర కమిటీ సభ్యులు టి చంద్రపాల్, ఎండి యూనస్, పరసా లక్ష్మి, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నగర కార్యదర్శి కొడాలి. సుజాత, కమిటీ సభ్యులుబూర. భవాని, నాయకులు డి.సత్యనారాయణ, ఈడే రామారావు, పి నాగయ్య, ఇసుకముఠ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక క్వారీలను తెరవాలి

### సీపీఎం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు

**గన్నవరం,(ఉంగుటూరు), అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక క్వారీ లను తెరవాలని ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రము లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇసుక సరఫరా ద్వారా నిర్మాణ రంగ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పిల్లి రాజారావు, వెన్నూతల గ్రామ సర్పంచ్ తెల్లాకుల వెంకట రామ్మోహనరావు, సిఐటియు మండల కార్యదర్శి కడవకొల్లు రామరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మాతంగి సంతోష్ కుమార్, షేక్ సుభాని, రవి, వెంకటేశ్వరరావు, అనీల్ పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక హామీని తక్షణ అమలు చేయాలి




**నందిగామ, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అక్టోబర్ 4న నందిగామ పట్టణ గాంధీ సెంటర్లో ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని సిపిఎం పార్టీ నందిగామ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేసి భవనిర్మాణ కార్మికులను ఆదుకోవాలని భవనిర్మాణ కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని మన జిల్లాలో భవన నిర్మాణ రంగంలో 36రకాల వృత్తుల్లో సుమారు 1,50,000 వేల మంది పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు ఇసుక కొరత వల్ల పనులు లేక భవన నిర్మాణ కార్మికులు అల్లాడుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయింది ఇదిమంచి ప్రభుత్వం అనే పేరుతో ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికల ముందు కూటమి పార్టీల నేతలు ఇసుక ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు ఎన్నికల ప్రణాళిక లో కూడా చెప్పారు, భవన నిర్మాణ కార్మికుల తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అని చెప్పారు, ప్రతిపక్షంలో ఉండంగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్,లోకేష్ ఆందోళన చేశారు ఆందోళన చేస్తున్న కార్మికులకు మద్దతు ప్రకటించారు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా ఇసుక ఇచ్చి ప్రజలను కార్మికులను ఆదుకుంటామని చెప్పారు.కానీ నేటికీ సమస్యను పరిష్కారం చేయకుండా మంచి ప్రభుత్వా అని చెప్పుకుంటు ఇంటింటికి స్టిక్కర్లు వేస్తా ఉన్నారు. గతంలో మాదిరిగానే ఇతర రాష్ట్రాలకు ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుంది,ప్రజాప్రతినిధులు అధికార పార్టీ నేతలు పాలుచోట్ల ఇసుకపై పెత్తనం చేస్తున్నారు, ముఖ్యమంత్రి పదే పదే బహిరంగ హెచ్చరిస్తూ ప్రకటనలు ఇస్తున్న పరిస్థితుల్లో మార్పు రాలేదు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల్లో ఉన్న కొరిన్నిటిని తెరిచి అందరికీ ఇసుక ఉచితంగా ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సయ్యద్ ఖాసిం,గోపి నాయక్,వెంకటేశ్వరరావు, లాజర్,పుల్లయ్య, దానయ్య, సురేష్, శ్రీను నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు దగ్ధం

### సర్వం కోల్పోయిన బాధితులు

### ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని కోరుతున్న గ్రామస్తులు











**కోడూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కవానిదారి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజా మున జనసైనికుడు పచ్చ వీరబాబు నివాస గృహం దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే గృహం దగ్ధమైనట్టు తెలియవస్తోంది. సమాచారం అందుకున్న అవనిగడ్డ ఫైర్ ఇంజన్ సిబ్బంది హుటాహుటిన సంఘనట వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ పూర్తిగా ఇల్లు దగ్ధమైంది. అయితే ఫైర్ స్టేషన్ సిబ్బంది రావడంతో పక్కనున్న నివాస గృహాలకు ఎటువంటి ప్రమాదం లేకుండా మంటలను అదుపు చేయగలిగారు. ఈ ప్రమాదంలో వారికి జీవనాధా రమైన నాలుగు గేదలకు తీవ్ర గాయలవ్వగా, ద్విచక్ర వాహనం, రెండు సైకిళ్లతోపాటు ఇంటిలోనే ఉన్న సర్టిఫికెట్స్, నివాస డాక్యుమెంట్స్ పూర్తిగా కాలిపోయాయి.

**దిక్కుతోచని స్థితిలో బాధితులు**

షార్ట్ సర్క్యూట్ కారణంగా సర్వంకోల్పోయిన బాధితులు ఆవేదనలో మునిగిపోయారు. బాధితుడు వీరబాబు, అతని భార్య, తమ ఇద్దరు పిల్లలతో ఇంటిలో ఉండగా ఈ ప్రమాదం జరిగినట్లుగా కానీ వారు కాలుతున్న సమయంలో ముందుగా బయటకి వచ్చేయడంతో ప్రాణాపాయం తప్పినట్లు చెబుతున్నారు. బాధితుడు మాట్లాడుతూ ఏం చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని, తనకు జీవనాధారమైన గేదెలు కాలిపోయి గాయాలపాలయ్యాయని, వ్యవసాయం పనులు చేసుకునే తమకు ఇప్పుడు ఏం చెయ్యలో తెలియని దిక్కుతోచని స్థితిలో ఉండి పోయామన్నారు. పిల్లలకు సంబంధించిన సర్టిఫికేట్ ల నుంచి తమ ఇంటి డాక్యుమెంట్ లు, ద్విచక్రవాహనం, వాటారు మోటారు, సైకిళ్లు పూర్తిగా కాలిపోయాయని బాధితుడు భోరున విలపించడం గ్రామస్తులను కంటతడి పెట్టించింది.

**ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు ఆదుకోవాలి : గ్రామస్తులు**

సర్వంకోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవా లని, ఈ ప్రమాదం గురించి పెద్దలకు స్థానిక ప్రజా ప్రతినిధులే తెలియజేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. వారిని ఓదార్చడమే



తప్ప ఎవరు కూడా వారి బాధను తీర్చలేమని, స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి వారిని ప్రభుత్వం ఆదుకునేలా చూడాలని గ్రామస్తులు మీడియా ముఖంగా ఎమ్మెల్యేను కోరారు.

## దాతృత్వం చాటిన సీఐ

### అభినందించిన నక్కవాని దారిగ్రామస్తులు



**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు మండలం నక్కవానిదారి గ్రామంలో పచ్చా వీరబాబుకు చెందిన గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు పూర్తిగా దగ్ధమైంది. నాలుగు పశువులకు గాయాలవ్వగా, విలువైన ఆస్తి పత్రాలు, మోటారు సైకిల్ మొదలైనవి పూర్తిగా కాలిపోయాయి. సంఘటన స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన అవనిగడ్డ సీఐ యువకుమార్ మానవతా దృక్పథంతో సర్వం కోల్పోయిన పచ్చ వీరబాబు కుటుంబానికి రూ.10,000లు ఆర్థిక సాయం అందించారు. సీఐ దాతృత్వ గుణానికి బాధితులు కృతజ్ఞతలు తెలుపగా, గ్రామస్తులు అభినందించారు.



## ఇండియా పోస్ట్‌తో అమెజాన్ ఒప్పందం

**విజయవాడ మేజర్ న్యూస్ :** తమ దేశవ్యాప్త లాజిస్టిక్స్ భాగస్వామ్యాన్ని పటిష్టం చేసుకునేందుకు అమెజాన్ ట్రాన్స్‌పోర్టేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (అమెజాన్ ఇండియా), డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ (ఇండియా పోస్ట్) వ్యూహాత్మక అవగాహన ఒప్పందాన్ని ప్రకటించాయి. అమెజాన్ కస్టమర్ సెంట్రిసిటీ, సాంకేతిక నైపుణ్యాన్ని ఇండియా పోస్ట్ విస్తారమైన లాస్ట్ మైల్ డెలివరీ నెట్‌వర్క్, దశాబ్దాల నైపుణ్యంతో కలపడం ద్వారా, ఈ-కామర్స్ లాజిస్టిక్స్‌లో బెంచ్‌మార్క్‌లను పునర్నిర్వచించడమే ఈ సహకారం ఉద్దేశం. అవగాహన ఒప్పందం ప్రకారం, సామర్థ్యాలను పెంచేందుకు, వనరుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడానికి, వారి లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లలో సామర్థ్య భాగస్వామ్యాన్ని అన్వేషించేందుకు రెండు సంస్థలు అంతరాయం లేని సమగ్రతను, జ్ఞాన మార్పిడి ద్వారా కార్యకలాపాలను చేరువగా ఉంటూ, కాలానుగుణంగా నిర్వహిస్తూ వస్తారు. ఈ కూటమి అమెజాన్ వినియోగదారులకు ముఖ్యంగా భారతదేశంలోని మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో డెలివరీ అనుభవాన్ని పెంచుతూ పరస్పర వృద్ధిని పెంచుతుంది.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 19 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి లెనిన్ బాబు 8 మందికి ఒక్కొక్కరికి రూ.15,000ల చొప్పున 11 మందికి ఒక్కొక్కరికి రూ.10,000ల చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## విద్యార్థుల చేతుల్లోనే భవిష్యత్

### కెయూ ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు



మచిలీపట్నం మేజర్ న్యూస్ : విద్యార్థుల కష్టపడి చదువుకుంటేనే వారి భవిష్యత్ అద్భుతంగా ఉంటుంది అని, చదువుకునే వయసు లో వ్యసనాలకు బానిస అయితే అంధకారం అవుతుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. కెయూ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ముగింపు కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇంజినీరింగ్ మూడవ సంవత్సరం విద్యార్థులకు ఇటువంటి శిక్షణా తరగతులు ఉపయుక్తమవు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాకినాడ జెఎన్టీయులో సూపర్ 50, సూపర్ 30 బ్యాచ్ లు ఎంపిక చేసి శిక్షణా తరగతు లు నిర్వహిస్తారని, వారు 50 లక్షలు, 30 లక్షల ప్యాకేజీ ఉద్యో గాలను ఖచ్చితంగా సాధిస్తారని చెప్పారు. ఇక్కడ కూడా ఆ తరహా కార్యక్రమం నిర్వహణకు అవసర మైన చర్యలు తీసుకో వాలని సూచించారు. ఇంజినీరింగ్ కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీన్ ఆచార్య సుందర కృష్ణ,శిక్షణా తరగతుల ట్రైనర్ దుర్గా ప్రసాద్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


**పాస్‌పోర్టుపోయినది**

చందన మోహనరావు,
తండ్రి కేదారీష్,
నెంబర్. **N8445699** నెంబరు గల పాస్‌పోర్టు సూర్యరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీతారాం పురంలో ఈ మధ్య ఇల్లు షిఫ్టింగ్ అవుతున్న సమయంలో పోయినది. దొరికిన వారు ఈక్రింది నెంబర్‌కు తెలియజేయగలరు. తెలియజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.
**9948311555**


## ఎన్‌ఆర్‌జిఎస్ నిధులతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**నందిగామ, అక్టోబర్ 4, మేజర్ న్యూస్:** మండలంలోని ఐతవరం గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులు ద్వారా సిసి రోడ్లు నిర్మాణం కొరకు నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య గ్రామానికి రూ. 20లక్షలు మంజూరు చేసి ఉన్నారు. ఆ రోడ్లకు శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి వసంత నాగేశ్వరావు, నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్, గ్రామ పంచాయితీ సర్పంచ్, గ్రామ తెలుగుదేశం, జనసేన,కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.

## నేడు పార్టీ కార్యాలయం వద్ద ప్రజా దర్బార్



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** ఈనెల5వ తేదీ శనివారం పెడన నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వ ర్యంలో బంటుమిల్లిలోని జానకీరామపురం టిడిపి పార్టీ కార్యలయం వద్ద ప్రజాదర్బార్ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి 12:00 వరకు జరగనున్నది. సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మక చేపట్టిన ఈ కార్యక్రమం ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జరగనున్నది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రజల వద్ద నుంచి వినతలు స్వీకరించి పరిష్కరించనున్నారు.

## ఆర్డీవో ను మర్యాదపూర్వకంగా కలిసిన సాయిబాబా



**నందిగామ, అక్టోబర్ 4, మేజర్ న్యూస్:** రెవెన్యూ డివిజన్ అధికారిగా నూతన బాధ్యతలు చేపట్టిన కె.బాలకృష్ణని మర్యాద పూర్వకంగా నందిగామ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందిగామ సబ్ బ్రాంచ్ చైర్మన్ – పారేపల్లి సాయిబాబు సెక్రటరీ పటాపంచల రామారావులు తెలిశారు.రెవెన్యూ డివిజన్ అధికారి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.బాలకృష్ణ నీ మర్యాద పూర్వకంగా కలిసి బొకే,శాలువా తో సత్కరించారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ నందిగామ శాఖ రాబోయే రోజుల్లో చేయు సేవా కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నందిగామ ఆర్.డి.ఓ మాట్లాడుతూ స్థానికంగా రెడ్ క్రాస్ సొసైటీ వారు చేసే ప్రతీ సేవా కార్యక్రమలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## బంటుమిల్లిలో ప్రభుత్వ మద్యం షాపుకు తాళం



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** అద్దె చెల్లించలేదని షాప్ యజమాని ప్రభుత్వం మద్యం షాపుకు గురువారం రాత్రి తాళం వేశారు. కృష్ణా జిల్లా బంటుమిల్లిలోని మాల్ ప్రభుత్వ మద్యం షాప్ కు మద్యం షాప్ సిబ్బంది తాళం వేసిన తరువాత షాప్ యజమాని అద్దె చెల్లించలేదని మరో తాళం వేశారు. దీంతో షాపు సూపర్వైజర్, సిబ్బంది బంటుమిల్లి పోలీస్స్టేషన్లో శుక్రవారం ఉదయం ఫిర్యాదు చేశారు. స్థానిక ఎస్సై గణేష్ కుమార్ ఇరువర్గాలను చర్చించి శుక్రవారం మధ్యాహ్నం మద్యం షాపు వేసిన తాళం తీయించి మద్యం షాపు తెరిచారు.

# వాడవాడలా భారీగా కోగంటి పుట్టినరోజు వేడుకలు





**కంచికచర్ల అక్టోబర్ 4 మేజర్ న్యూస్ :** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల కూటమి నాయకుల,కార్యకర్తల మధ్య కోగంటి శుక్రవారం కేక్ కట్ చేశారు. ముందుగా అధికారులు, నాయకులు,కార్యకర్తలు కోగంటి బాబుకి శాలువాలు కప్పి బొకే లిచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఉదయం నుండి పార్టీ కార్యాలయం కోలాహలంగా మారింది.కార్యకర్తలు ఆనందోత్సాహాలతో బాబు పుట్టినరోజు వేడుకలను జరిపారు. భారీ ఎత్తున



బాణాసంచా పేల్చి వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. కోగంటి పుట్టినరోజు సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో సచివాలయం 3 లో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. పరిటాల,నక్కలంపేటలో ఉదయం నుండి పండగ వాతావరణం నెలకొంది.అడుగడుగునా కోగంటి బాబు పుట్టినరోజు కేకులను కట్ చేశారు.అలాగే నాలుగు మండలాల్లోని గ్రామాల్లో కూడా కోగంటి పుట్టినరోజు వేడుకలు భారీ ఎత్తున జరిపారు.పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కోగంటికి పుట్టినరోజు వేడుకలు తెలిపేందుకు మహిళలు స్వచ్ఛందంగా భారీ ఎత్తున తరలిరావడం విశేషం.

# ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట అక్టోబర్ 4 మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ





సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రజల నుంచి ప్రజావినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ. ప్రజా వేదికలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో మంచి ప్రభుత్వం ఏర్పడిందని ప్రజలందరూ చైతన్యవంతులై ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వెల్లడించారు. ప్రజా వేదికలో ఇళ్ల స్థలాలు,పెన్షన్లు, ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు కొట్టకపోయినటువంటి వారు, గత ప్రభుత్వంలో ఇంటి బిల్లులు రెండు బిల్లులు పడి మిగతావి పెండింగు ఉన్నవారు,కరెంటు సమస్యలు, వాటర్ సమస్యలు, డ్రైనేజీలు, డొంక రోడ్లు, రెవిన్యూ సమస్యలు పై ప్రజల నుండి అధికంగా 111 వినతులు వచ్చాయన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి అర్జీని పి.జి.ఆర్.ఎస్ ద్వారా 30 రోజులు లోపు పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే తాతయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిరంతర పుస్తక పఠనం ఉన్నత శిఖరాలను చేరుస్తుంది

### సన్ స్టార్ పాఠశాల అకడమిక్ మెంటర్ శ్రీరామ్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నిరంతర పుస్తక పఠనం వల్ల విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని సన్ స్టార్ పాఠశాల అకాడమిక్ మెంటర్ శ్రీరామ్ అన్నారు. శుక్రవారం సన్ స్టార్ పాఠశాలలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ చిరిగినా చొక్కా అయినా తొడుక్కో, కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో – అన్న సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం మాటల్ని గుర్తు చేశారు. సన్ స్టార్ పాఠశాలలో వినూత్నంగా విశాలాంధ్ర పబ్లికేషన్స్, సన్ స్టార్ పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో వినూత్నంగా పుస్తక పఠనం అనే కాన్సెప్ట్ లో భాగంగ సన్ స్టార్ పుస్తక ప్రదర్శన విద్యార్థుల్ని విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. స్టార్ అకడమిక్ మెంటర్ శ్రీరామ్ పిల్లలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు పాఠ్యపుస్తకాలే కాకుండా పాఠ్యేతర పుస్తకాలు కూడా విస్తృతంగా చదివి దసరా సెలవులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జ్ఞానార్జనకు పుస్తకాలే దిక్సూచులు అన్నారు. దేశ నాయకుల జీవిత చరిత్ర, చక్రవర్తుల చరిత్ర, రాజుల చరిత్ర, సమకాలీన అంశాలు,నీతి కథలు ఇత్యాది విషయాలపై పిల్లలు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. త్రిభాషా సూత్రాన్ని పాటిస్తూ మాతృభాషను గౌరవించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి పలకరిస్తే పద్యం చెప్పేలాగా ఉండాలన్నారు. శ్రవణ,భాషణ,పఠన, లేఖన, నైపుణ్యాలలో తర్ఫీదు పొందాలన్నారు. సెల్ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉంటూ పుస్తక పఠనంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లి, తండ్రి తొలి గురువులని అమ్మ ఒడి మొదటి బడి అని అన్నారు. నడక, నడవడిక, క్రమశిక్షణ, పట్టుదలతో కార్యసాధనలో విద్యార్థులు విజయ తీరాలు చేరుకోవాలన్నారు. పిల్లలు పుస్తకాల మీద పూర్తి అవగాహన, పుస్తక పఠనం వంటివి పెంపొందించు కోవాలని పిలుపు నిచ్చారు. ఈ బుక్ స్టాల్ విద్యార్థినీ విద్యార్థులకు పూర్తి ఉపయుక్తంగా ఉంటుందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సన్ స్టార్ స్కూలు ప్రిన్సిపల్స్ స్టార్ కాలేజ్, సన్ స్టార్ స్కూల్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు సన్ స్టార్ విశాలాంధ్ర పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా బుక్ స్టాల్ లో పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు సహాయ ఫౌండేషన్ సాయం



**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణంలో గల తోటమూలకు చెందిన ఇమ్మంది రామారావు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయాడు దీంతో అతని కుటుంబ సభ్యులు అతని మృతదేహానికి అంత్యక్రియలు చేయలేని పరిస్థితిలో ఉన్నారని తెలుసుకొని సహాయ ఫౌండేషన్ ద్వారా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.11,500లు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఆ సంస్థ అధ్యక్షుడు ఉస్మాన్ భాష తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులకు నగదును అందించారు. రామారావుకు భార్య ఒక కుమార్తె ఉన్నారు. భార్య కూడా అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతూ ఉందని కుమార్తె ఒక ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ కష్టపడుతుందని తన సంపాదన తల్లితండ్రుల మందులు ఖర్చులకు, కొద్దిపాటి కుటుంబ పోషణకు కూడా సరిపోక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలుసుకొని తమ వంతు సహాయంగా తన తండ్రి అంత్యక్రియల కోసం నగదును ఇచ్చామని తెలిపారు.ఈ నగదు తమ ఫౌండేషన్ సభ్యులు బల్లి శశాంక్ అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మైత్రీ మెగా వస్త్ర దానం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్వచ్ఛతాహి సేవలో భాగంగా మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని గత వారంలో మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజల నుంచి సేకరించిన పాత బట్టలను శుక్రవారం పట్టణం లోని నారాయణపురం, రైలుపేట, వైఎస్ఆర్ కాలనీ, ఖాలేఖాన్ పేట మంచినీళ్ల కాలువ మొదలైన ప్రాంతాలలో రోడ్డు పక్కన గుడిసెలలో నివసించే యానాదులకు, పేదవారికి అందజేయడం జరిగింది. దాదాపు 500 మంది పిల్లలు,1500 మంది ఆడవాళ్లకు, మగవాళ్లకు బట్టలు అందచేయడం జరిగింది. నిత్యం అన్నదానం,వస్త్ర దానం ద్వారా ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోన్న మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ సేవలకు బందరు పట్టణ ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది.ఈకార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, సభ్యులు కనకరాజు, రామకృష్ణ మాస్టారు,ప్రసాద్, ఫణి,యేసు, కాసాని రవి,శివరాం,సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, అక్టోబర్ 4, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సౌమ్య శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. నందిగామ మండలంలోని మునగచర్ల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రింద రూ. 20 లక్షల రూపాయల సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో మాట్లాడుతూ.సూపర్ సిక్స్ పథకాలను అన్నివర్గాల ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ఎజెండాగా, ఇచ్చిన ప్రతి హామీని, మాటను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా శక్తి పటాలకు మచిలీపట్నం పెట్టింది పేరు..



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవాల సందర్భంగా శతాబ్దం దాటినప్పటికి బందరులో ఓ ఆచారం కొనసాగుతోంది. ఇప్పటికీ బందరు వాసులు భక్తి శ్రద్ధలతో ఆచారాన్ని తూచ తప్పకుండా పాటిస్తున్నారు. ఆ ఆచారాన్ని పాటిస్తే తమకు సకల శుభాలు కలుగుతాయని వారి ప్రగాఢ నమ్మకం. అసలేంటా ఆచారం ఎందుకంత నమ్మకం. కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నం దసరా శక్తిపటాలకు పెట్టింది పేరు బెడవాడ దుర్గమ్మ దసరా ఉత్సవాలు తరవాత అంత పెద్దఎత్తున దసరా వేడుకలు బందరులో నిర్వహిస్తారు. శక్తిపటాల ఊరేగింపు విషయానికి వస్తే కోల్‌కతా తర్వాత అంతస్థాయిలో నిర్వహించేది కూడా మచిలీపట్నంలోనే ఈ ప్రాంతానికి చెందిన మాజీ సైనికుడు దాదాసింగ్ శతాబ్దం క్రితం కోల్కత్తాలోని కాళీకామాత చిత్రపటాన్ని ఈడేపల్లిలో ప్రతిష్ఠించి పూజలు చేశారు. చిన్న తాటిఆకుల పందిరి క్రింద ఏర్పాటు చేసిన కాళికామాత గుడి నేడు దేవాలయంగా రూపాంతరం చెందింది! అప్పటి నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతుంది. శక్తిపటాల ప్రదర్శనను మచిలీపట్నానికి పరిచయం చేసింది ఆయనే. పండుగ రోజుల్లో మనిషికి శక్తివేషం వేసి వెదురు కర్రలతో తయారుచేసిన దుర్గామాత శక్తి పటానికి కాగితాలు అంటించి దుర్గామాత బొమ్మవేసి రంగులు అద్ది, అతని వీపునకు కడతారు. శక్తిపటాలు కట్టుకున్న వ్యక్తి పురవీధుల్లో ఊరేగుతుండగా డప్పుమోతలతో నృత్యం చేస్తూ భక్తులు అతనిని అనుసరిస్తుంటారు. శక్తిపటం కట్టుకున్న వ్యక్తిని దుర్గామాత ఆవహిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. అలా ఊరేగుతున్న శక్తిపటాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నల్లని దుస్తులతో ఒక చేతిలో చురకత్తి, రెండో చేతిలో ఆరడగుల శక్తిపటాన్ని భుజానకెత్తుకుని నిర్వహించే ప్రదర్శన భక్తిభావాలను చాటుతుంది. ఒక వైపు



ఆంజనేయస్వామి మరోవైపు కాళికామాత చిత్రాలను మనోహరంగా రూపొందించిన పటం చూపరులకు కనువిందు చేస్తుంది. అంతే కాకుండా పెద్ద పులి వేశధారణలు ప్రత్యేక ఆకర్షణలుగా కొంత మంది ఈ దసరా సందర్భంగా వివిధ రకాలైన వేషధారణలో పట్టణాల్లో సంచరిస్తూ దసరా ఉత్సవానికి మరింత శోభను చేకూరుస్తారు. సకుటుంబ సపరివారంగా వీక్షణం గతంలో మచిలీపట్నంలోని శక్తిగుడి, గొడుగుపేట గాయత్రిమాత ఆలయం ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనలు జరిగేవి. ఇప్పుడు ఇతర ప్రాంతాలనుంచి వచ్చే భక్తులు శక్తిపటాలు ఎత్తుకుంటున్నారు. రుద్రభూమిలో తెల్లవారు జామున పూజలు చేసి శక్తిపటాన్ని ఎత్తుకునే వ్యక్తి ఉపవాస దీక్షను స్వీకరిస్తారు. ఈ వేడుకను తిలకించేందుకు స్థానికులతో పాటు వారి బంధువులు, భక్తులు అధికసంఖ్యలో పట్టణానికి తరలివస్తుంటారు. కోనేరు సెంటర్లో ప్రత్యేక ప్రదర్శన ముఖానికి కాళికామాత ముఖచిత్రాన్ని కరాళంగా ధరిస్తారు. ఉదయం ఉపవాస దీక్షతో మొదలయ్యే ప్రదర్శన సాయంత్రం వరకూ కొనసాగుతుంది. శక్తిపటాన్ని ధరించడం వలన కోరిన కోర్కెలు తీరుతాయన్నది భక్తుల నమ్మకం. బందరు లోని పలు దేవాలయాల్లో శక్తిపటాలను ఉంచి పూజలు చేస్తారు విజయదశమి నాటి రాత్రి ఆయా ప్రాంతాలనుంచి శక్తిపటాలు ఊరేగింపుగా బయలుదేరి కోనేరు సెంటర్లో ప్రత్యేక ప్రదర్శన నిర్వహిస్తారు. తెల్లవారుజాము వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. శక్తిపటాలు కోనేరు సెంటర్కు చేరుకోవడంతో దసరా ఉత్సవాలు ముగుస్తాయి.

## ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేయాలి



**వత్సవాయి, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని వత్సవాయి మండలం డిప్యూటీ తహశీల్దార్ రవికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి టి.రమేష్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చి వంద రోజులైతున్న కానీ నేటికి రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక హామీని అమలు చేయడం లేదని వెంటనే హామీని అమలు చేసి భవన నిర్మాణ దారులని నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని ఇప్పటికే వారి పరిస్థితి చాలా దుర్భరంగా ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి ఇసుక ఉచిత విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులకు బి.రాము, కూరపాటివెంకటేశ్వర్లు, ఏసుపోగు వెంకటరత్నం,రత్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## అపార్ట్మెంట్ లు తనిఖీ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు



**నందిగామ, అక్టోబర్ 4, మేజర్ న్యూస్:** పట్టణంలో అనుమతులకు మించి నిర్మాణాలు చేపట్టిన 60 అపార్ట్మెంట్లను ఉమ్మడి కృష్ణాజిల్లా టౌన్ ప్లానింగ్ డిటి రామకృష్ణ తనిఖీలు చేశారు. పట్టణంలో అనుమతులకు మించి నిర్మాణం చేపట్టిన అపార్ట్మెంట్లను కొలతలు టౌన్ ప్లానింగ్ అధికారులు తీసుకున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా టౌన్ ప్లానింగ్ డిటి రామకృష్ణ మాట్లాడుతూ నందిగామలో 60 అపార్ట్మెంట్లను కొలతలు సేకరించామని పూర్తిస్థాయి రిపోర్టును రాజమండ్రి టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ కు పంపుతామని ఆయన ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు.




## ఉచిత ఇసుక హామీని తక్షణ అమలు చేయాలి

**జగ్గయ్యపేట అక్టోబర్ 4 మేజర్ న్యూస్ :** సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని కోరుతూ జగ్గయ్యపేట మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఉచిత ఇసుక హామీని తక్షణం అమలు చేయాలని కోరుతూ తాహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు ఏస్ రామనాథం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని వెంటనే అమలు చేసి భవనిర్మాణ కార్మికులను ఆదుకోవాలని భవనిర్మాణ కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని భవన నిర్మాణ రంగంలో 36రకాల వృత్తుల్లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇసుక కొరత వల్ల పనులు లేక భవన నిర్మాణ కార్మికులు అల్లాడుతున్నారు, ఉపాధి కోల్పోయిన కార్మికులకి తోడు సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలు, వరదల వలన ప్రజలు మరింత ఇబ్బంది పడుతున్నారు, ఇసుక కొరత అధిక రేట్ల వలన భవనిర్మాణరంగం ఇబ్బందులు ఎదుర్కొంటు ఉంది. ఇళ్ల నిర్మాణాలు చేసుకునే చిన్న, మధ్యతరగతి వర్గంపై భారీ భారం పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల్లో ఉన్న అన్ని ఇసుక క్వారీలను తెరిచి అందరికీ ఇసుక ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ, రావెళ్ల శేషు, షేక్ గౌస్ మియా, కె వెంకటేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికులు కటకం చిన్న కాశయ్య, కిరణ్, గోపి, పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## హాజీ అక్బర్ భాయ్‌కు ముస్లిం సోదరుల సన్మానం



**నందిగామ, అక్టోబర్ 4, మేజర్ న్యూస్:** పట్టణ వాస్తవ్యులు హాజీ షేక్ అక్బర్ అలి హలీమీ కుటుబ సభ్యులు ఇరాక్ లోని బాగ్దార్ షరీఫ్ దర్గాకు శుక్రవారం బయలుదేరుతున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు వారికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైసీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్ రెడ్డిని ఓడించండి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న కృష్ణా, గుంటూరు జిల్లాల ఎం.ఎల్.సి ఎన్నికల్లో వైసిపి పట్టభద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థిగా గౌతమ్ రెడ్డిని ఓడించండి అంటూ రాయల్ కాప్స్ అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు, ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శి గుడివాక రామాంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దివంగత శాసనసభ్యులు బెజవాడ బొబ్బిలి, వంగవీటి మోహన రంగాని తీవ్రమైన పదజాలంతో దూషించడమే కాకుండా వారి తనయుడు వంగవీటి రాధాకృష్ణను ఎన్నో ఇబ్బందులకు గురి చేసి విజయవాడ నగరంలో భూ కబ్జాలకు, సెటిల్‌మెంట్‌లకు బ్రాండ్ అంబాసిడర్‌గా క్రిమినల్ చరిత్ర ఉన్న గౌతమ్ రెడ్డిని చిత్తుగా ఓడించి సౌమ్యులు, మృదస్వభావి, నిజాయితీ పరుడైన కూటమి అభ్యర్థి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మేజారిటీతో గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు బహుమతిగా ఇవ్వాలని రంగా వారసులమని చెప్పుకుని 5 సంవత్సరాలు అధికారం అనుభవించి జిల్లాకు ఆయన పేరు పెట్టించలేని అసమర్థ వైసిపి నాయకులకు బుద్ధి చెప్పాలని వంగవీటి అభిమానులకు, మోగా అభిమానులకు, ఎన్.డి.ఎ కూటమి కార్యకర్తలకు గుడివాక రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు.

## వరద బాధితులకు దుప్పట్లు, దోమతెరలు పంపిణీ




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వరద బాధితులకు మెడికల్ అండ్ హెల్త్ సూపర్ వైజర్, ఐసిఈఎ తిరువూరు సంస్థ ప్రతినిధి కమ్మిలి తారక రామారావు ఆర్థిక సహకారంతో దుప్పట్లు, దోమతెరలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని పులిగడ్డ పంచాయితీ ఏరియాలోని వరద బాధితులకు శుక్రవారం వసుమట్ల, రేగుల్లంక, పల్లిపాలెం ప్రాంతాల్లోని వరద బాధితులకు శుక్రవారం సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. దాతల సహకారం మరువలేనిదని తారక రామారావును సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శి అనిత, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తమ్మిరెడ్డి శివ శంకరరావుకు అభినందనలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ చైర్మన్‌గా జనసేన పార్టీ నాయకులు తమ్మిరెడ్డి శివ శంకరరావు భాద్యతలు తీసుకుంటున్న సందర్భంగా ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు అభినందనలు తెలిపారు. శుక్రవారం విజయవాడలో తమ్మిరెడ్డిని రాయపూడి కలిసి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. శివ శంకర రావు మొదటి నుండి పార్టీ కోసం ఎనలేని కృషి చేశారని, ఆయన కృషిని గుర్తించి జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పదవిని తమ్మిరెడ్డికి ఇచ్చేందుకు అవనిగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ తరుపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కూడా అభినందనలు తెలియచేసి, శివశంకరరావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన డ్వామా పిడి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని వారి ఛాంబర్‌లో శుక్రవారం మర్యాదపూర్వ కంగా కలిసి డ్వామా పిడి మొక్కను అందజేశారు. ఎన్ వి శివప్రసాద్ యాదవ్ కృష్ణాజిల్లాకి బదిలీపై వచ్చారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డ జన్మదినోత్సవం సందర్భంగా పండ్లు పంపిణీ





**హనుమాన్ జంక్షన్, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జన్మదినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్టు అట్లూరి రాజశేఖర్, కమ్మవారి ఐక్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పరుచూరి రామకృష్ణ ల సంయుక్త ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ లో పండ్లు పంపిణీ చేశారు. యార్లగడ్డ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం హనుమాన్ జంక్షన్ లోని రిక్షా కార్మికులు, అనాధలు, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న యార్లగడ్డ వెంకట్రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. వెంకట్రావు సారథ్యంలో గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కేడీసీసీ చైర్మన్గా పనిచేసిన యార్లగడ్డ కేవలం సంవత్సరం స్వల్పకాలంలోనే కేడీసీసి ని దిగ్విజయంగా నడిపించి దేశంలోనే రెండో స్థానంలోకి తీసుకువెళ్లారని కొనియాడారు. రూ. 4కోట్ల టర్నోవర్ను రూ.9 వేల కోట్లకు చేర్చిన ఘనత యార్లగడ్డకే దక్కిందన్నారు. రైతుబిడ్డగా రైతుల శ్రేయస్సు కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నతికి కృషి చేశారని ప్రశంసించారు. ఎమ్మెల్యేగా తన పదవి కాలంలో గన్నవరంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పరుచూరి రామకృష్ణ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఇంతకుముందెన్నడూలేనంత ఓట్ల మెజార్టీ సాధించిన వెంకట్రావు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సాధించారని కొనియాడారు. అవినీతి రహిత పాలన అందిస్తూ గన్నవరం ప్రజల ఆశయాల మేరకు పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు లింగం శ్రీధర్, పొట్లూరి బెనర్జీ, అక్కినేని గోకుల్, జర్నలిస్టులు ధనియాల అప్పారావు, చలమలశెట్టి శ్రీనివాసరావు, అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చల్లపల్లి ఎంపీడీవోగా ఎవి.రమణ



**చల్లపల్లి, అక్టోబరు 4, మేజర్ న్యూస్:** చల్లపల్లి ఎంపీడీవోగా ఎవి. రమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గుడివాడ ఎంపీడీవోగా పనిచేసిన ఆమె బదిలీపై చల్లపల్లి వచ్చారు. చల్లపల్లిలో ఎంపీడీవోగా పనిచేసిన చినరాట్నాలు విస్సన్నపేట బదిలీపై వెళ్లారు. ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోను మండల స్థాయి అధికారులు, సర్పంచ్లు, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## రెడ్డిగూడెం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన టీ కె వి రమణ



**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా టీకేవీ రమణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఏలూరు జిల్లా మండవల్లి మండలం నుండి సాధారణ బదిలీల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెడ్డిగూడెం ఎంపీడీవో గా బదిలీ అవటం జరిగిందని ఆయన తెలిపారు ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న బి వై విష్ణు ప్రసాద్. గుడివాడ మండలం ఎంపీడీవో గా బదిలీ అయ్యారు.. ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానన్నారు.

# అర్చకుల వేతనాల పెంపుపై హర్షం

## రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘ నాయకులు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** యువ గళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ దూప, దీప, నైవేద్య సాయం పదివేల రూపాయలు ఇస్తామంటూ ఇచ్చిన హామీని అమలు చేస్తు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినందుకు గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కు, ఎంపీ, వల్లభనేని బాలసౌరికి, కూటమి ప్రజాప్రతినిధులు అందరికీ రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ, బ్రాహ్మణులకు అండగా ఉండే మాజీ ఎంపీ, తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, కొనకళ్ల నారాయణరావు ఆర్టీసీ చైర్మన్ గా.పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నందున శుక్రవారం రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో కొనకళ్ల నారాయణరావు కార్యాలయంలో పలువురు బ్రాహ్మణులు వేద ఆశీర్వచనముతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తూ కొనకళ్ల నారాయణరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపీ, తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, కొనకళ్ల నారాయణరావు మీడియాతో మాట్లాడుతూ.. బ్రాహ్మణులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అన్నారు. బ్రాహ్మణ సంక్షేమం కోసం గత టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేసి నిరుపేద బ్రాహ్మణులను ఎంతోమందిని ఆదుకున్న ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బ్రాహ్మణ సంక్షేమాన్ని నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున అన్ని వర్గాల ప్రజలతో పాటు బ్రాహ్మణ సంక్షేమానికి కూడా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది అన్నారు.రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, పి. వి. ఫణి కుమార్ మీడియాతో మాట్లాడుతూ.దేవాలయాలలో ధూప, దీప నైవేద్య పథకానికి పదివేల రూపాయలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రంలోని బ్రాహ్మణులందరూ స్వాగతిస్తూ చంద్రబాబు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు అన్నారు. యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం ధూప, దీప, నైవేద్య సాయం పదివేల రూపాయలకు పెంచుతూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని, ఈ అవకాశాన్ని అర్హత ఉన్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ పదివేల రూపాయలు ప్రతినెల అర్చకుడి ఖాతాలో ఆన్లైన్ ద్వారా జమ చేస్తారు అన్నారు.అలాగే వేద విద్యను అభ్యసించిన యువతకు యువ నేస్తం కింద 3000 రూపాయలు చంద్రబాబు ప్రభుత్వం సాయం అందజేస్తుందని దీనిని కూడా అర్హత కలిగిన వారు సద్వినియోగపరుచుకోవా లని కోరారు.గత వైసిపి పాలకులు బ్రాహ్మణులను నిర్లక్ష్యం చేశారని, బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు ప్రభుత్వంతోనే సాధ్యమైందని రాష్ట్రంలోని బ్రాహ్మణులు అందరూ గ్రహించారు అన్నారు. త్వరలోనే బ్రాహ్మణ కార్పొరేషన్ కు కూడా పూర్వవైభవం వస్తుంది అని అన్నారు.బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అండగా ఉండే కొనకళ్ల నారాయణరావుకు ఆర్టీసీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు చంద్రబాబుకు రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు, వి. రామకృష్ణారావు, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, పి. వి. ఫణి కుమార్ తో పాటుగా రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు, లోల్లా కుటుంబ శాస్త్రి, పిసుపాటి రాము, రెండు చింతల జోగి శర్మ, పవన్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంతాన లక్ష్మిగా అమ్మ దర్శనం




**కోదూరు, మేజర్ న్యూస్ :** మండలంలో లింగారెడ్డి పాలెం,గ్రామంలో ఏం చేసి ఉన్న శ్రీ బాలా త్రిపురసుందరి సమేత శ్రీ గోకర్ణేశ్వరస్వామి దేవస్థానం లో శుక్రవారం అమ్మవారు శ్రీ సంతాన లక్ష్మి అమ్మవారి అవతారంలో దర్శనం ఇచ్చారు. కావున భక్తులందరూ పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాద స్వీకరించి అమ్మవారు కృపకు పాత్రులు కావాల్సిందిగా, ఆలయ ఈవో సిహెచ్.సుధాకర్ రావు తెలిపారు.

## సర్వింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఎన్జీవో బాధితులకు చేయూత



**నందిగామ, అక్టోబర్ 4, మేజర్ న్యూస్:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వైఎస్ఆర్ కాలనీలో సర్వింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఎన్జీవో విజయవాడ వారిచే బుడమేరు వరద ముంపు నకు గురి అయిన అనాధ కుటుంబాలకు చెందిన పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల కుటుంబాలకు 170 కుటుంబాలకు ఒక్కొక్కరికి 1000 రూపాయలు విలువ కలిగినవి మానసిక వికలాంగ విద్యార్థులకు 15 కుటుంబాలకు ఒక్కొక్కరికి 1500 విలువ కలిగిన కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్వింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గద్దం చంద్రశేఖర్ సుదర్శన్ ఫౌండేషన్ చైర్మన్ బాణాల జగదీష్ సీనియర్ ఉపాధ్యాయులు కే నెహ్రూ పాల్గొన్నారు. దాతలకు కాలనీ ప్రజలు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేసిన మహినాథ్



**ఎ.కొండూరు, అక్టోబర్ 4, మేజర్ న్యూస్:** ప్రవాస భారతీయుడు బొప్పన మహినాథ్ శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కలసి ముఖ్యమంత్రి సహాయనిధికు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మహినాథ్ మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను మహినాథ్ ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు ముఖ్యమంత్రి అభినందించారు ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనేది ఎప్పటికప్పుడు గమనిస్తూ పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చేయాలని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నే రవికుమార్, మొర్ల తిరుపతిరావు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోని సత్కరించిన కూటమి నేతలు



**కోదూరు, మేజర్ న్యూస్ :** కోదూరు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన సుధా ప్రవీణ్ను కోదూరు మండల కూటమినేతలు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, పిట్టలంక సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యదర్శి పాలడుగు ఆనందరావు, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు నీటి సంఘాల మాజీ అధ్యక్షులు పూత బోయన సీతారత్న సాయిబాబు, మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు అప్పికట్ల వినోద్, చందు రామాంజనేయులు, పణి తదితరులు పాల్గొన్నారు.

# క్యూలైన్లో వెళ్లి దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి కొల్లు రవీంద్ర





## క్యూలైన్లలోని ఏర్పాట్లు, ఇతర సదుపాయాల పరిశీలన

## పలువురు భక్తులకు తాగునీరు, మజ్జిగ, పాలు అందించారు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా మార్చేందుకు ప్రభుత్వం పని చేస్తోంది. అందుకు దైవ సంకల్పం కావాలని ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ ఆశీస్సులు ప్రభుత్వానికి మెండుగా ఉండాలని కోరుకున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. శరన్నవరాత్రుల రెండో రోజున క్యూలైన్లో వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. క్యూలైన్లలో ఏర్పాట్ల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు మంచినీరు, మజ్జిగ అందిస్తున్న విద్యార్థులతో మాట్లాడారు. స్వచ్ఛందంగా ముందుకు రావడాన్ని అభినందించారు. క్యూలైన్లలో వెళ్తున్న వారికి పలు చోట్ల తాగునీటి బాటిళ్లు అందించారు. చిన్నారులకు క్యూలైన్లలో పాలు అందించారు. స్వయంగా పలువురు చిన్నారులకు పాలు తాగించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం శరన్నవరాత్రి వేడుకలకు ఏర్పాట్లు చాలా బాగున్నట్లు భక్తులు చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

అధికారులు, పోలీసులు, స్వచ్ఛంద సేవకులు ముందుకు వచ్చి ఏర్పాట్లలో భాగస్వాములు కావడం అభినందనీయం అన్నారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన రోజుల్లో కూడా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.

# సెరీకల్చరు మంచి రోజులు వస్తాయి ఎమ్మెల్యే మండలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** సెరీ కల్చర్కు తమ ప్రభుత్వంలో మంచి రోజులు వస్తాయని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం చల్లపల్లి మండలం వెలివోలు గ్రామంలో చల్లపల్లి, ఘంటసాల మండలాల వరద బాధిత పట్టు పరిశ్రమ రైతులకు పట్టు పురుగుల ఔషదముల ఉచిత పంపిణీ కార్యక్రమం జరిగింది. ఏపీ పట్టు పరిశ్రమ సహకారంతో రెయిన్ బో ఆగ్రో వెట్ సిరి టెక్నాలజీస్ ఎండి బోడిచర్ల వెంకట సుబ్బారాయుడు ఆధ్వర్యంలో సెరీకల్చర్ డిడి దిరిశాల వాణి పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. 100 మంది రైతులకు రెండు లక్షల రూపాయల విలువైన ఔషదాలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా పంపిణీ చేశారు. తొలుత పట్టు రైతులు తమ సమస్యలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల మ్యానిఫెస్టోలో సెరీకల్చరుకు ప్రాధాన్యత ఇచ్చారనీ, తమ కూటమి ప్రభుత్వం పట్టు పురుగుల పెంపకందారులకు మేలు చేసేందుకు త్వరలో విధానం రూపకల్పన చేస్తుందన్నారు. సెరీకల్చరుకు ఉపాధి పథకాన్ని అనుసంధానం చేయాలనే సూచన ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. ప్రభుత్వ పరంగా పట్టు రైతులకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రెయిన్ బో ఆగ్రో వెట్ సిరి టెక్నాలజీ ఎండి బొడిచర్ల వెంకట సుబ్బారాయుడు మాట్లాడుతూ, రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో తమ సంస్థ ద్వారా వరద ప్రభావిత గ్రామాల్లో రూ. 5 లక్షలు కేటాయించి సెరీకల్చర్, హార్టికల్చర్ రైతులకు సహాయం చేస్తున్నట్లు తెలిపారు. తెలుగుభాష అభివృద్ధికి దశాబ్దాలుగా కృషిచేస్తున్న మండలి బుద్ధప్రసాద్ను తొలిసారి కలిసిన సందర్భంగా తెలుగుభాష పట్ల తనకున్న అపారమైన అభిమానం, బుద్ధప్రసాద్ పట్ల ఉన్న గౌరవంతో మరో హామీ ఇస్తున్నట్లు తెలిపారు. రెండేళ్లపాటు తమ సంస్థ ద్వారా పట్టుపురుగుల ఔషదాలు కొనుగోలు చేసే రైతులకు 40శాతం రాయితీ ఇస్తామని సుబ్బారావు ప్రకటించారు. కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి.ప్రసాద్, సర్పంచ్ వేములమడ రజిత, వైస్ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్లు పైడిపాముల కృష్ణకుమారి, గుత్తికొండ రాము, నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, షేక్ నబీఘోరి, వాసిరెడ్డి రాకేష్, మురాలనాగేశ్వరరావు, కోనేరు శ్రీనివాసరావు, కార్యదర్శి ద్రాక్షాయణి తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్సీగా ఆలపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి



**పామర్రు అక్టోబర్ 4 మేజర్ న్యూస్ :** రానున్న గుంటూరు – కృష్ణాజిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి తరఫున పోటీలో ఉన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను శాసనమండలి సభ్యునిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ, నూతన ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో శుక్రవారం జరిగిన ఎమ్మెల్సీ అభ్యర్థి పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పాటుపడిన విధంగా మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు కృషిచేసి తమ తమ గ్రామాల్లో ఉన్న పట్టభద్రులందరిని ఓటర్లుగా చేర్చేందుకు పాటుపడాలన్నారు. ఓటర్ నమోదు ప్రక్రియ ముగిసిన అనంతరం పార్టీ అభ్యర్థి అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓట్లు వేసే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. అనంతరం పోలింగ్ నిర్వహణలో కూడా పూర్తిస్థాయిలో బూత్ ఏజెంట్లు, కార్యకర్తలు సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వహించాలని కోరారు. వీరికి గ్రామ కమిటీ నాయకులు పూర్తిస్థాయిలో సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో విద్యావంతులకు, యువతకు ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు తమ పార్టీ ఇచ్చిన హామీ మేరకు యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉద్యోగ కల్పనలో ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఆలపాటిని శాసనమండలికి పంపడం ద్వారా మనవాణిని వినిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ సభకు అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలో పేద ప్రజల కోసం ఎన్నో సేవలు చేసిన మాజీ మంత్రి, విద్యావంతుడు అయిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు పట్టభద్రులంతా పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆయన న్యాయవాద విద్యను అభ్యసించి తెనాలి ఎమ్మెల్యేగా చేసిన సేవలు అక్కడ ప్రజలు ఎన్నటికీ మరువలేనివన్నారు. పేద వారి ముఖాల్లో వెలుగుని నింపే వ్యక్తి ఆలపాటి అని అటువంటి వ్యక్తిని మనం శాసనమండలి సభ్యునిగా ఎన్నుకోవడం ద్వారా మరిన్ని సేవల పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు. గత ఎన్నికల్లో పనిచేసిన విధంగానే తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి ఆలపాటి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

శాసన మండలి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని, రాజకీయ వ్యవస్థను భ్రష్టు పట్టించిన ఘనత వైఎస్ఆర్సిపి కే దక్కుతుందన్నారు. 175 స్థానాలకు 151 స్థానాలు ఇస్తే విర్రవీగిన పార్టీని ప్రజలు ఛీకొట్టి 11 స్థానాలకే పరిమితం చేశారని పేర్కొన్నారు. అయినప్పటికీ ఆ పార్టీ నాయకులకు ఎటువంటి జ్ఞానోదయం కలుగకపోగా మరింత వికృత చేష్టలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడైన స్వర్గీయ నందమూరి తారక రామారావు స్వస్థలానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు మొదటి నుండి ప్రాధాన్యతను ఇస్తూ వచ్చిన తెలుగుదేశం పార్టీ 100 రోజుల పాలనలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఇప్పటికే పలు కార్యక్రమాలను అమలు పరచడం జరిగిందన్నారు. రానున్న శాసనమండలి ఎన్నికల్లో పట్టభద్రులంతా తమ పార్టీకి మద్దతు ఇచ్చి గెలిపించాలని ఆలపాటి కోరారు.

ఈ సభలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, నియోజకవర్గం పరిధిలోని పామర్రు, మొవ్వ, పమిడిముక్కల తోటవల్లూరు పెదపారుపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, లింగమనేని రామలింగేశ్వర రావు, రాజులపాటి శ్రీనివాసరావు, వీరపనేని శివరాం, చలసాని రమేష్ చౌదరి (చంటి), తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మైనేని ఇందిర, పామర్రు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు లాజరస్, జనసేన పార్టీ పమిడిముక్కల, మొవ్వ పార్టీల అధ్యక్షులు సనక కిరణ్, చలమల శెట్టి శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు..



## గాయత్రీదేవిగా అమ్మవారి దర్శనం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీగాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు మామిళ్లపల్లి శివరామకృష్ణ అమ్మవారికి విశేష అలంకారాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ శైవక్షేత్రం నడకుదురు శ్రీపృధ్వీశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీబాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారికి విశేష పూజలు చేశారు. చల్లపల్లిలోని శ్రీఅన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి వారి ఆలయం, లక్ష్మీపురంలోని శ్రీదుర్గాపార్వతీ సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయాల్లో అమ్మవార్లకు విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలు చేశారు. గ్రామాల్లో ఉత్సవ పందిళ్లలో అమ్మవారిని ప్రతిష్టించి పూజలు చేశారు.

## అక్రమ గ్రావెల్ రవాణాపై ఎస్సై ఉక్కుపాదం

### జేసీపీ, ఐదు ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్కు తరలింపు



**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** మండలంలోని జగ్గవరపు గట్టు వద్ద జెసిపి ఏర్పాటు చేసి అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరిపి ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్న వారిని రెడ్డిగూడెం ఎస్సై బి మోహన్ రావు పట్టుకున్నారు. ఇందులో భాగంగా గత కొంతకాలంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ గ్రావెల్ను ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్నారు, సమాచారం తెలుసుకున్న ఎస్ఐ శుక్రవారం తమ సిబ్బంది, రెవెన్యూ వారితో కలిసి జగ్గవరపు గట్టి దగ్గర ఒక జెసిపి ఐదు ట్రాక్టర్లులను, పట్టుకొని స్టేషన్కు తరలించారు, వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకొనున్నట్లు ఎస్సై మోహన్ రావు తెలిపారు.

46

తిరుపతి లడ్డు పై ఆరోపణలు బాధ్యతారాహిత్యం



చల్లపల్లి మేజర్ న్యూస్ తిరుపతి లడ్డూపై ప్రభుత్వ పెద్దలు చేస్తున్న ఆరోపణలు బాధ్యతారాహిత్యమని దీనిపై కోర్టు ఆదేశించిచినట్లుగా నిష్పక్షపాతంగా విచారణ జరగాలని న్యాయవాది గౌతమ్ డిమాండ్ చేశారు. మోపిదేవి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌతం మాట్లాడుతూ లడ్డూ వ్యవహారంలో ప్రజలను రెచ్చగొడుతున్న నాయకులపై తాను పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే అక్కడ కనీసం ఫిర్యాదు ముట్టినట్లుగా రశీదు కూడా ఇవ్వలేదన్నారు. నిన్న తాను ఫిర్యాదు చేస్తే తనని భయపెడుతూ ఎన్నో ఫోన్లు వచ్చాయని తాను ఇలాంటివాటిని లెక్క చేసే వ్యక్తిని కానని కూటమి అరాచకాలపై తన పోరాటం ఇలానే సాగుతుందని తెలిపారు. త్వరలోనే తాను వైసిపి అధినేత వై ఎస్ జగన్ మోహన రెడ్డి ని కలుస్తానని, తాను ప్రస్తుత అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జి సింహాద్రి రమేష్ బాబుతో కలసి నడుస్తానికి సిద్ధమని తెలిపారు. తాను జగన్ కి వీరాభిమానినని, తన కుటుంబ సభ్యులు గతంలో టిడిపి లో కొనసాగినప్పటికీ తన పయనం మాత్రం జగన్ తోనేనని వివరించారు. కూటమినేతలకు బెదిరేదిలేదని పేర్కొన్నారు.

48

ఘనంగా కమసాని సత్యవతి పుట్టినరోజు వేడుకలు



నందిగామ, అక్టోబర్ 4, మేజర్ న్యూస్: నగర పంచాయతీ 14 వ వార్డు కౌన్సిలర్ కామసాని సత్యవతి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి స్వగృహంలో కేక్ కటింగ్ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండూరు వెంకటరావు, ఎండ్లపల్లి శ్రీనివాసరావు, రాటకొండ కోటేశ్వరరావు, ఈపూరి నాగేశ్వరరావు, సూర్యనారాయణ, సురేష్, వివిధ హోదాలో ఉన్న టిడిపి

# చెడుపై మంచి విజయానికి ప్రతీకే 'విజయదశమి'

**ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి** | **శ్రీచైతన్యలో అంబరాన్నంటిన దసరా వేడుకలు**






**కృష్ణలంక మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో దేవి నవరాత్రుల గొప్పతనాన్ని, దుర్గామాత వైశిష్ట్యాన్ని తెలియజేస్తూ దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి మాట్లాడుతూ జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి, అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భంగా 10వ రోజు పండుగ జరుపుకుంటారన్నారు. రావణుడిని శ్రీరాముడు సంహరించిన రోజు, అన్యాయంపై న్యాయం గెలిచిందనే చిహ్నంగా భావించి, రావణుని దిష్టిబొమ్మని దహనం చేస్తారు. శుంభ, నిశుంభులను దుర్గాదేవి వధించి విజయం పొందిన రోజుగా భావిస్తారన్నారు. అమ్మవారిని అపరాజిత అంటారని, అంటే పరాజయం లేదని అర్థమని, జమ్మి చెట్టులో అపరాజిత కొలువై ఉంటుందని నమ్ముతారన్నారు. బొమ్మల కొలువు పెట్టడం ఆనవాయితీ వస్తుంద న్నారు. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువుగా, బ్రహ్మతేజము పాద ములుగా కలిగిన మంగళ మూర్తిగా అవతరించి శత్రువులను చీల్చి చెండాడిం దన్నారు. చెడుపై మంచి విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ విజయదశమి మనలో ఉన్న చెడును గుర్తించి దాన్ని తొలగించి విజయాన్ని పొందాలని తెలియజేశారు. విద్యార్థులు వారిలోని కళానైపుణ్యాన్ని తెలియజేస్తూ దేవి నవరాత్రులలో అమ్మవారు రూపాలైన బాల త్రిపురసుందరీ గాయత్రి, అన్నపూర్ణ, లలిత త్రిపుర సుందరి, మహాచండీ, మహా లక్ష్మి, సరస్వతీ, దుర్గాదేవి, మహిషాసురమర్ధినీ, రాజరాజేశ్వరీదేవిగా అవతార వేషధారణలు చేసి, నృత్య ప్రదర్శనల ద్వారా అమ్మవారి వైశిష్ట్యాన్ని వ్యక్తం చేస్తూ ప్రదర్శనలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.జి.యం. యం.మురళి కృష్ణ, ఆర్.ఐ.జె.రాజేష్ బాబు, అకడమిక్ డీన్ కె. రాము, ఇన్ చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి హామీల అమలుకు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 2వ తేదీ మచిలీపట్నంలో పర్యటించి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించి, అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. స్థానిక ఆంధ్ర జాతీయ కళాశాలను ప్రభుత్వం టేకప్ చేస్తుందని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలుకు, కళాశాల పరిస్థితులపై కలెక్టర్ ఆరా తీశారు. ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్ పరిధిలో జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఓరియంటల్ హై స్కూల్, బీఈడీ, ఐటిఐ, వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యాసంస్థలు నడుస్తున్నా యని, గతంలోనే రాష్ట్ర దేవాదాయ శాఖ పరిపాలన పర్యవేక్షణలోనికి తీసుకువచ్చారని, ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కళాశాల కరస్పాండెంట్ కుటుంబరావు, ప్రిన్సిపాల్ మురళీమోహన్ కలెక్టర్కు వివరించగా, బైలాస్ తో సహా సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. మచిలీపట్నంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, మచిలీపట్నంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య స్టార్మ్ వాటర్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటుకు ఇప్పటివరకు చేపట్టిన పనులు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై కలెక్టర్ మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో ఆరా తీశారు. బందరు పోర్టు పనులు ఇప్పటివరకు చేపట్టినవి, చేపట్టవలసిన పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులతో ఆరా తీశారు. పోర్టు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్వో కె చంద్రశేఖర్ రావు, సిపిఓ గణేష్ కృష్ణ, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వెంకట్రావు, పోర్టు ఈఈ కెవికె పల్లారావు, పబ్లిక్ హెల్త్ అధికారి రాంప్రసాద్, హ్యాండ్లూమ్స్ అధికారి కే సూరిబాబు, బందరు తాసిల్దారు మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు మండల ఎంపీడీవోగా సుధా ప్రవీణ్



**కోడూరు, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సుధా ప్రవీణ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఎక్కడ ఎంపీడీవోగా పనిచేస్తున్న ఆర్ శ్రీనివాస రావు గురువారం గుంటూరు జిల్లా పెదకా కాని ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. గతంలో కోడూరు మండలంలో ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన సదా ప్రవీణ్ బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లి మరల కోడూరు మండలానికి తిరిగి వచ్చారు.

## పామర్రు ఎండీఓగా జ్యోతి



**పామర్రు అక్టోబర్ 4 మేజర్ న్యూస్ :** పామర్రు మండలం ఎండిఓ గా కె. జ్యోతి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన రామకృష్ణ ముదినేపల్లి మండలానికి బదిలీ కాగాన ఆ స్థానంలో ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలంలో పనిచేస్తున్న జ్యోతి బదిలీపై ఇక్కడికి వచ్చి బాధ్యతలు చేపట్టారు. అలాగే కార్యాలయ పర్యవేక్షణ అధికారిగా జిల్లా పరిషత్ నుండి బదిలీ పై వచ్చిన ఎం. సత్యనారాయణమూర్తి, ఇవోఆర్డీ గా ఘంటసాల మండలం నుండి బదిలీపై వచ్చిన కిషోర్, పంచాయతీ రాజ్ ఏఇ గా మొవ్వ నుండి బదిలీ పై వచ్చిన రామారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ గా చల్లపల్లి నుండి బదిలీపై వచ్చిన సుధాకర్ రావు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. స్థానిక ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ ను ఈ అధికారులు కలవగా వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# గాయిత్రి దేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవార్లు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దివిసీమ లోని అమ్మవార్లు గాయిత్రి దేవిగా దర్శనం ఇచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా 2 వ రోజు అయిన శుక్రవారం రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి దేవాలయంలో అమ్మవారిని ఆలయ అర్చకులు ఘంటశాల సంతోష్ పవన్ కుమార్ శర్మ అమ్మవారిని గాయిత్రి దేవిగా అలం కరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం, సాయంత్రం విశేష పూజలు అనంతరం కుంకుమ అర్చనలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని సామూహికంగా లలిత సహస్ర నామ పారాయణం చేశారు. గ్రామదేవతగా వీరాజిల్లుతున్న లంకమ్మ అమ్మవారిని దసరా ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు గాయిత్రి దేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు. 5 వ వార్డులోని కంచి కామాక్షమ్మ అమ్మవారి ఆలయంలో, 3 వ వార్డులోని రామాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని, మండల పరిధిలోని వేకనూరు లోని మాదివాడ వారి అంకాలమ్మ అమ్మవారిని, ఉభయ ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో పార్వతి అమ్మవారిని, మోదుమూడి గ్రామంలో ఆదిశేషుని దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవార్లను గాయిత్రి దేవిగా అలంకరించి విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. గాయిత్రి అంటే పంచముఖ అవతారంలో అమ్మవార్లు దర్శనం ఇచ్చారు. గాయిత్రి మంత్రం అనేది 24 బీజాక్షరాల మంత్ర మంజూష కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాజశేఖర స్వామి దేవస్థానం, లంకమ్మ అమ్మవారి ఆలయాల వద్ద నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించగా ఆ యా ఆలయాల కమిటీ ఉత్సవ నిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999